లింగాలఘనపురంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మోసం చేయడమే శ్రీహరి నైజం

- కడియంకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలి
- కార్యకర్తల సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు

లింగాలఘనపురం, మార్చి 30 : అవకాశవాదంతో రాజకీయంగా మోసం చేయడం, వెన్నుపోటు పొడవడం ఆనాటి నుంచే ఎమ్మెల్యే కడియం శ్రీహరికి అలవాటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ గౌడ్ ,ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఒకప్పుడు రాజకీయ భవిష్యత్ ఇచ్చిన టీడీపీలో దివంగత ఎన్టీఆర్‌కు, నాడు టీఆర్ఎస్‌లో చేరేందుకు చంద్రబాబుకు వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. పదేళ్లు బీఆర్ఎస్‌లో ఎన్నో పదవులు అనుభవించిన శ్రీహరి ఉద్యమ నేత కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. దమ్ముంటే ముందు ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలువాలని వారు సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా నిలువాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సేవెల్లి సంపత్, ఉడుగుల భాగ్యలక్ష్మి, గోలి రాజిరెడ్డి, తీగల సిద్దూగౌడ్, బాలమల్లేశ్, గట్టగల్ల శ్రీహరి, రేగు శ్రీను, దయ్యాల గణేశ్, నల్ల రాహుల్, గాదెపాక విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కడియం రాజీనామా చేయాలి..

చిల్పూరు : ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో ఎన్నో పదవులు అనుభవించిన కడియం శ్రీహరి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నందున దమ్ముంటే ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చిన్న పెండ్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ నేతలను కాదని బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్యను అధిష్ఠానం ప్రకటించినప్పటికీ అవకాశవాదంతో కడియం శ్రీహరి పార్టీకి ద్రోహం చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు జనగామ యాదగిరి, తాళ్లపల్లి జగన్నాథం, బత్తుల రాజన్‌బాబు, మామిడాల సంపత్‌రెడ్డి, బాపిరెడ్డి, శాగ వెంకటేశ్వర్లు, మాతెన రాజు, గుంటి బీమయ్య, రంగు రవి, తాళ్లపల్లి క్రాంతికుమార్, అలుగు అశోక్, రాజేశ్, శ్రీనివాస్, అరూరి స్వామి, ప్రవీణ్, సాయి పాల్గొన్నారు.

చిల్పూరు : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత ఎడవెల్లి కృష్ణారెడ్డి

అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఇసుక లారీ

జనగామ చౌరస్తా, మార్చి 30 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న డివైడర్‌ను శనివారం ఉదయం అదుపుతప్పి ఓ ఇసుక లారీ ఢీకొంది. దీంతో లారీ ముందు భాగంలో ఉన్న టైర్లు, ఆయిల్ ఫిల్టర్లు, డీజిల్ ట్యాంక్ దెబ్బతిన్నాయి.

ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ ముజీబ్‌తో పాటు క్లీనర్ లక్ష్మణ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. భద్రాచలం నుంచి చేర్యాలకు ఇసుక లోడుతో వస్తున్న ఈ లారీ రన్నింగ్‌లో ఉండగానే స్టీరింగ్ విరిగిపోవడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టినట్లు తెలిసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

★Open lands, Plots Old and New Houses, Villas, Duplex Houses, Farm Land 2900 Sq.Yards, Raghunathpalli, For sale Contact: 7396215583.
NTW-00

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్
★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745.
NTW-323036

LEASE/ RENT
★HNK, ఆదాలత్ నుండి K.L.N రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్ (S.V.కాలనీ) రోడ్ నెం.5, 4 అంతస్థుల భవనం, ప్రతి ఫ్లోర్ 1650 Sft కిరాయి / లీజ్ కి ఇవ్వబడును. (New బిల్డింగ్) సంప్ర|| సెల్ : 9502879612
KMM-11619

HOUSE FOR SALE
★శివ నగర్, వాల్‌మార్ట్ దగ్గర 105 గజాలు వెస్ట్‌ఫేస్ 30ft. రోడ్, G+2 (15x63) గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1st ఫ్లోర్ 3 రూమ్స్, 2nd ఫ్లోర్ స్లాబ్ గల ఇల్లు అమ్మబడును. ధర: 66,00,000/-, సంప్ర: 9963218888.
NTW-00

WANTED
jobs Apply Now!
★Experienced Supervisors Needed. 1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287

WANTED HOSPITAL STAFF
★మెడికల్ షాప్ Boys/ ఫార్మసిస్ట్‌లు, GNM నర్సులు, O.T. Assts. కావలెను. సంప్ర: GUARDIAN HOSPITAL, ములుగు 'X' రోడ్, WGL. 12 to 2pm.
NTW-369

ట్రైనింగ్ సెంటర్
★త్రియా బోటిక్ ట్రైనింగ్ సెంటర్‌లో బ్లౌజెస్, డ్రెస్సెస్, క్రాప్ టాప్స్, లాంగ్ ఫ్రాక్స్ కుట్టడం నేర్పించబడును. ఇ.నెం. 25-10-219/1, బాపూజీ నగర్, కాజీపేట, సెల్: 9347200940.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

'కడియం'ను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు

- శ్రీహరి స్వార్థ రాజకీయాలను అధిష్ఠానం పరిశీలించాలి
- జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 30 : బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కడియం శ్రీహరి మొన్నటి వరకు నీతులు చెప్పి తన స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయించాడని జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి విమర్శించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరాలనుకున్న కడియం శ్రీహరి మా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోడం బాధాకరమన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిన కడియం శ్రీహరిని పార్టీలో చేర్చుకునే ముందు అధిష్ఠానం పునరాలోచన చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సింగపురం దయాకర్, గుర్రం యాదగిరి, మార్క శ్రీనివాస్, సింగపురం నాగయ్య, సింగపురం వెంకటయ్య, ఐలపాక శ్రీనివాస్, ఏలియా, చింత జోత్స్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : అధికార దాహంతోనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయించుకున్నారని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌లో కడియం శ్రీహరికి డిప్యూటీ సీఎం, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినా ఆ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడంతో కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయించారని విమర్శించారు. ముందు ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి రాజీనామా చేశాకే కాంగ్రెస్‌లోకి రావాలని జగదీశ్ చందర్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్, నాయకులు మంద రమేశ్, కావటి భాస్కర్, కొమురెల్లి, గాదె రమేశ్, గొల్లపల్లి కుమారస్వామి బాల్నె పరశురాములు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్‌లో చేరాలనుకుంటున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అధిష్ఠానం ఆలోచించి పార్టీలోకి తీసుకోవద్దని పార్టీ మండల ఇన్‌చార్జి తీగల మహేందర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొన్నటి వరకు బీఆర్ఎస్‌లో ఉన్న కడియం శ్రీహరి నిత్యం కాంగ్రెస్‌పై విమర్శలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ బలోపేతం కోసం నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. తన కూతురు రాజకీయ భవిష్యత్ కోసం కడియం స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, నష్కల్ ఎంపీటీసీ పాశం శిరీషాసురేశ్ కుమార్, దేశాయితండా ఎంపీటీసీ యాదగిరి, నా యకులు ఇల్లందుల యాదగిరి, టీ భిక్షపతి, తౌటి సునిల్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని ఆ పార్టీ జిల్లా నాయకుడు కీసర దిలీప్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కడియం శ్రీహరి అవకాశవాద రాజకీయాలతో మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అధికార దాహంతోనే ఆయన పార్టీ మారుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సాదం విజయమనోహర్, వంగ ఉప్పలయ్య, బెజ్జం అంజనేయులు, రాంనర్సయ్య, బృగుమహర్షి పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : తన జీవితంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని గతంలో పలుమార్లు చెప్పిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అదే పార్టీలో చేరేందుకు సిద్ధమవడం సిగ్గుమాలిన విషయమని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. జఫర్‌గఢ్‌లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్, సాగరం ఎంపీటీసీ రజిత, మాజీ మండలాధ్యక్షుడు చిట్టిమల్ల కృష్ణమూర్తి, అధికార ప్రతినిధి ముక్తార్ అలీ మాట్లాడారు. తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచిన సింగపురం ఇందిర వెంటే తామంతా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి విజయ్, దాట్ల అశోక్, నీలం రాజయ్య, వాసం యాకయ్య, కొప్పుల జనార్దన్, మర్రి సుధీర్‌రెడ్డి, బుల్లె పరశురాములు, శ్రీను, దావిద్, రాజేంద్రప్రసాద్, హరిబాబు, భాస్కర్, ఐలయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రఘునాథపల్లిలో మాట్లాడుతున్న జగదీష్‌చందర్‌రెడ్డి

చిల్పూరులో మాట్లాడుతున్న తీగల మహేందర్

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు కీసర దిలీప్‌రెడ్డి

పోస్టల్ బ్యాలెట్‌లో సవరణలు గుర్తించాలి

జనగామ చౌరస్తా, మార్చి 30 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ సవరణలు గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పోస్టల్ బ్యాలెట్‌పై పీవోలు, ఏపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏప్రిల్ 1న శిక్షణ ఇస్తామని తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఫారం-12 (ప్రీ ఫిల్డ్)ను పీవోలు, ఏపీవోలు తీసుకొని వాటిలో ఏవైనా సవరణలు ఉంటే సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఏవో రవీందర్, డీఐఈవో రాంప్రసాద్ పాల్గొన్నారు.

జనగామలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న క్రైస్తవులు

జనగామలో 'రన్ ఫర్ జీసస్'

జనగామ చౌరస్తా, మార్చి 30 : జిల్లా కేంద్రంలో క్యాథలిక్, ప్రొటెస్టంట్ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'రన్ ఫర్ జీసస్' విజయవంతమైంది. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఉన్నపుర సెంటినరీ చర్చి నుంచి రైల్వే స్టేషన్, కూరగాయల మార్కెట్, గుండ్లగడ్డ, ధర్మకంచ, సంజయ్ నగర్, అంబేద్కర్ నగర్, దయానిలయం నుంచి తిరిగి ఉన్నపుర చర్చి వరకు క్రైస్తవులు రన్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు పీ ఫిలిప్, జీ నర్సింగరావు, రవి కుమార్, నల్లా జాన్, కాలేబు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

గిర్నితండా వద్ద వాహనాల తనిఖీ

కొడకండ్ల, మార్చి 30 : ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మండలంలోని గిర్నితండా వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. శనివారం ఏసీపీ అంబాల నర్సయ్య చెక్‌పోస్టును పరిశీలించారు. సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నర్మెట, మార్చి 30 : వెల్దండకు చెందిన కల్యాణం వెంకటయ్య ఇటీవల మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. పెద్దమాతరి నర్సింహులు, అంజయ్య, ఉమాకర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

రఘునాథపల్లి, మార్చి 30: నిడిగొండకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు తూడి సమ్మయ్య తల్లి తూడి ఎల్లమ్మ(75) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతదేహంపై భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాసమల్ల కొమురయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కొమ్మగల్ల కృష్ణ, తూడి అంజయ్య, తూడి సమ్మయ్య, తిప్పారపు ప్రకాశ్, గొల్లూరి కృష్ణ, మేకల యాదగిరి, రాసమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హామీ ఇచ్చినా అందని సాగునీరు

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి

మాట్లాడుతున్న సుందరరాంరెడ్డి

దేవరుప్పుల, మార్చి 30: 'రైతులు క్షమించాలి.. రెండు రోజుల్లో నీళ్లొస్తాయని..' పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని, దేవరుప్పుల మండలానికి చుక్క నీరు రాలేదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధర్మసాగర్, స్టేషన్‌ఘన్‌పూర్‌లోని దేవాదుల రిజర్వాయర్లు నిండుగా ఉన్నా పాలకుర్తి నియోజకవర్గంలో యాసంగి పంటలకు నీరందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు రాకపోవడానికి కారణం ఎవరని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతోనే దేవరుప్పుల మండలానికి నీళ్లు రాలేదన్నారు. దీంతో వందలాది ఎకరాల్లో వరి ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయారని సుందర్‌రాంరెడ్డి వివరించారు. ఓ వైపు రైతుబంధు సాయం అందక, మరోవైపు బోర్లలో నీళ్లు లేకపోవడంతో రూ.లక్షల్లో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలను పార్లమెంట్ ఎన్నికలలోపు అమలు చేస్తేనే ఓటడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందన్నారు.

ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు

చివరి రోజు ఏడుగురు విద్యార్థుల గైర్హాజర్

జనగామ చౌరస్తా, మార్చి 30 : పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షకు 6,698 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 6,691 మంది పరీక్ష రాశారు. ఏడుగురు గైర్హాజర్ అయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కే రాము తెలిపారు. చివరి రోజు జరిగిన పరీక్షకు 99.90 హాజరు శాతం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, నెల్లుట్ల జడ్పీహెచ్ ఎస్‌తో పాటు జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్, శాన్‌మారియా హైస్కూల్‌ను డీఈవో రాము పరిశీలించారు. జిల్లాలోని మరో 14 పరీక్ష కేంద్రాలను రెండు ఫ్లయ్యింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి. పదో తరగతి ఒకేషనల్ విభాగం విద్యార్థులకు 8 పరీక్ష కేంద్రాల్లో సోమవారం పరీక్ష నిర్వహిస్తామని డీఈవో రాము సూచించారు. 33 పరీక్ష కేంద్రాల్లో జనరల్ విభాగం విద్యార్థులకు పరీక్షలు ముగిసినట్లు రాము పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, వెస్ట్‌జోన్ డీసీపీ, ఏసీపీలతో పాటు ఇతర అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జఫర్‌గఢ్, మార్చి 30 : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఉప్పుగల్లు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మిల్కూరి విజేందర్‌రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజేందర్‌రెడ్డిని సంఘం బాధ్యులు, ఉపాధ్యాయులు సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు కే మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, మండల అధ్యక్షుడు సీతారామయ్య, అసోసియేట్ అధ్యక్షుడు సధానందం పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

చిల్పూరు,మార్చి 30 : రాజవరం గ్రామానికి చెందిన జాతర కొండ హరీశ్ శనివారం మృతి చెందినట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. హరీశ్ ఈ నెల 27న సాయంత్రం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

'కొందరు పార్టీ మారినా నష్టమేమీ లేదు'

రఘునాథపల్లి, మార్చి 30 : కొందరు అవకాశవాద రాజకీయాలతో పార్టీ మారినంత మాత్రాన కార్యకర్తలు అధైర్యపడొద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు నాయకులు స్వార్థంతో వ్యవహరించినా బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం జిల్లాలో ఎండిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడతారని రమేశ్‌యాదవ్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. సమావేశంలో జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముప్పట్ల విజయ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య, గూడ కిరణ్, బిర్రు మధు, బొంగు ఐలయ్య, ధనియాల రమాదేవి, ముప్పట్ల అశోక్, ముప్పట్ల రాజు, మేకల మురళి, అజయ్ పాల్గొన్నారు.

వ్యాయామ విద్యలో డాక్టరేట్

సోమనర్సయ్య

జఫర్‌గఢ్, మార్చి 30 : మండల కేంద్రానికి చెందిన సముద్రాల సోమనర్సయ్యకు వ్యాయామ విద్యలో కాకతీయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా లభించింది. ప్రొఫెసర్ రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేయడంతో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ రామనాథ్‌కిషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ రవికుమార్, ప్రిన్సిపాల్ ఏటీబీటీ ప్రసాద్ డాక్టరేట్ పొందిన సోమనర్సయ్యను అభినందించారు.

రోగులకు పండ్లు పంపిణీ

పండ్లు పంపిణీ చేస్తున్న గడ్డం సమ్మయ్య

జనగామ చౌరస్తా, మార్చి 30 : ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు, 'పద్మశ్రీ' అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య దంపతులు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సమ్మయ్య మాట్లాడుతూ 'పద్మశ్రీ' అవార్డుకు కేంద్రం తనను ఎంపిక చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి పాల్గొన్నారు.

డీపీవో రంగాచారికి ఘన సన్మానం

చిల్పూరు, మార్చి 30 : జిల్లా పంచాయతీ అధికారి కండ్లకుంట రంగాచారి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా మండలంలోని రాజవరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఘనంగా సత్కరించారు. సమావేశానికి జడ్పీ సీఈవో అనిల్‌కుమార్‌తోపాటు మండలాల్లోని ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు హాజరై రంగాచారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీపాద మధుసూదనాచారి, పంచాయతీ కార్యదర్శులు శేషుకుమార్, అజిజ్‌పాషా, రంగారెడ్డి, హేమలత, హైమావతి, స్నేహ, బాపునాయక్, శ్రీకాంత్, రాంబాబు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు

కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

బచ్చన్నపేట, మార్చి 30 : రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శనివారం మండలంలోని తమ్మడపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీఎస్‌వో రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీసీవో రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించొద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. రైతుల కోసం అవసరమైతే మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తహసీల్ కార్యాలయానికి వెళ్లి ధరణి రికార్డులు, పెండింగ్ ఫైళ్లు పరిశీలించారు. రైతులు ఇబ్బందులు పడకుండా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల కవితారాజు, నాయకులు మేకల రాజు, దాసరి శ్రీనివాస్‌రెడ్డి, దిడ్డిగ రమేశ్, మాసపేట రవీందర్‌రెడ్డి, సిద్దారెడ్డి, తిర్మల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, కారోబార్ నాగయ్య, సీఈవో బాలస్వామి,. సివిల్ సప్లయి డీటీ శ్రీనివాస్ పాల